# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.**01-02-2008** శుక్రవారం ఉదయం గం.**10.30** ని॥లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ, తేది: **24-01-2008.** విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

**1/330-** ది.**28-12-07** శుక్రవారం ఉదయం గం.**10.30**ని॥లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశముల తీర్మానములను ధృవపర్చుట గురించి.

**2/331** -విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని **122**వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

**3/332-** కేంద్ర ప్రభుత్వ మరియు ఐక్యరాజ్య సమితి అభివృద్ధి ప్రోగ్రామ్ ద్వారా ''పట్టణ భూకంప ప్రమాద నివారణ ప్రాజెక్టు'' (**2002-2007**), **2003**వ సం.ము నుండి అమలులో వున్నది. ఈ పథకము **5** లక్షల పైబడిన జనాభా కలిగి భూకంపములు వచ్చు అవకాశములను చూపు భారత దేశ పటము నందలి జోన్-**3, 4** మరియు **5** నందు వచ్చు నగరముల యందు అమలు చేయబడుచున్నది. విజయవాడ నగరము జోన్-**3** నందు పడుట వలన, పథకము అమలులో గల **38** నగరములలో ఒకటిగా కలదు.

భూకంపముల వలన ప్రత్యక్షముగా ఏ విధమైన హానీ జరుగనప్పటికీ దాని ప్రభావము భవనముల మీద పడుట వలన దృఢత్వము మరియు స్థిరత్వము లేని భవనములు కూలి ప్రాణ,ఆస్థి నష్టములు జరుగు చుండును. దీని నివారణార్థము సురక్షితమైన భవన నిర్మాణముల నిమిత్తము డిజైన్‌లలో తగు జాగ్రత్తలు తీసుకొనుటకుగాను కొన్ని భూకంప నివారణా చర్యలు తీసుకొనవలసియున్నది. అందులకుగాను భారత ప్రభుత్వ హోం ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ వారు సురక్షిత భవన నిర్మాణములకు తగు సూచనలు తయారు చేయుటకుగాను సాంకేతిక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసియున్నారు. ఈ కమిటీ వారు పలు సమావేశములు నిర్వహించి ప్రస్తుతము అమలులో గల బైలాలను సవరించుటకు మరియు క్రొత్త నిబంధనలను పొందు పరచుటకు సిఫార్సులు చేసియున్నారు. మన విజయవాడ నగరము జోన్-**3** నందు రిచ్టర్ స్కేలుపై **5.5** నుండి **6.9** మ్యాగ్నిట్యూడ్‌తో ఉన్నందున భూకంప ప్రమాదాలకు అతీతముగా సురక్షిత భవన నిర్మాణములు చేపట్టవలెనన్న కొన్ని చేర్పులను ప్రస్తుత నిబంధనలకు చేయవలసియున్నది. ఇప్పటికే దేశములోని కొన్ని నగరముల యందు ఈ విధమైన సవరణలు చేయబడినవి.

యు.ఎన్.డి.పి., భారత ప్రభుత్వ హోం ఎఫైర్స్ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ (కమీషనర్ ఆఫ్ డిసాస్టర్ మేనేజ్‌మెంట్) వారి సూచనలు మేరకు ది.**27-07-2007**న విజయవాడ నగరము నందు టెక్నో లీగల్ రిజిమ్ సబ్-కమిటీ సమావేశము నిర్వహించబడినది. అందు విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు, విజయవాడ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు, వివిధ ఇంజనీరింగ్ కళాశాలల యందలి సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్లు మరియు యు.ఎన్.డి.పి. ప్రాజెక్టు తరపున సాంకేతిక నిపుణులు హాజరై ప్రస్తుతము అమలులో గల నిబంధనలకు కొన్ని చేర్పులు సూచించినారు. (జతపరచబడినది). భారత ప్రభుత్వ హోం ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ వారు భవన నిర్మాణ నిబంధనలలో (బైలా లలో) చేర్చుటకు సిఫార్సు చేయబడిన విషయములు :

1) భూకంప ప్రమాద నివారణ, తుఫాను ప్రమాద నివారణ, సాధారణ భవన రక్షణ చర్యలు నిమిత్తము బి.ఐ.ఎస్. కోడ్ పాటించవలయును.

2) స్ట్రక్చరల్ డిజైన్స్ ఆధారముగా నివేదికలు తయారు చేయవలయును.

3) స్ట్రక్చరల్ డిజైన్స్‌ను పునర్ సమీక్ష జరుపవలయును.

4) స్ట్రక్చరల్ డిజైన్స్ తనిఖీ చేయుటకు మరియు సరియైన ఫలితాలు సాధించుటకుగాను –

- స్ట్రక్చరల్ డిజైన్స్ సేఫ్టీ సర్టిఫికెట్ పొందవలయును.
- నిర్మాణ సమయము నందు తగు జాగ్రత్తలు పాటించవలయును.
- క్వాలిటీ కంట్రోల్ తనిఖీలు మరియు సర్టిఫికెట్ పొందుట.
- తక్కువ ఖర్చు గల గృహ నిర్మాణములకు స్ట్రక్చరల్ అవసరాలు.
- నిర్మాణ సమయము నందు తనిఖీలు నిర్వహించి పూర్తి అయిన పిదప ఆక్యుపెన్సీ సర్టిఫికెట్స్ మంజూరు చేయుట.

5) ప్రకృతిపరమైన ప్రమాదాలు సంభవించు అవకాశము గల ప్రాంతములలో తీసుకొనవలసిన పరిరక్షణ చర్యలు.

6) ప్రొఫెషనల్స్ అనగా, స్ట్రక్చరల్ ఇంజనీర్స్, ఆర్కిటెక్ట్స్, బిల్డర్స్ మొదలగు వారు తగు ఫీజు మరియు డిపాజిట్ చెల్లించి నమోదు చేసుకొనవలసిన అవసరము కలదు.

కాగా రాష్ట్ర ప్రభుత్వము వారు ఇటీవల మన నగరము నందు భవన నిర్మాణ అనుమతులు పొందుటకు పాటించవలసిన నియమ నిబంధనలను జి.ఓ. నెం.678, ది.7-9-2007నందు మార్పులు చేసియున్నారు. సదరు ఉత్తర్వులలో 10 మీ. ఎత్తు దాటి నిర్మించదలచిన భవనముల యందు తీసుకొనవలసిన చర్యలను రూల్ 7.2 (ఎ) ii నందు ప్రత్యేకముగా పొందుపరచినారు. అందలి అంశములుపై సబ్-కమిటీ వారిచే సిఫార్సు చేయబడిన అంశములలో చాలా వరకు సరిపోవుచున్నవి. కానీ పూర్తి స్థాయిలోఅమలు జరుపవలెనన్న మరియు న్యాయపరమైన చిక్కులు ఎదురు కాకుండా ఉండుటకుగాను చట్టములో అనగా ''హైదరాబాద్ నగరపాలక సంస్థ చట్టము''లోని భవన నిర్మాణ నిబంధనలు (బైలాలు) మార్పు చేయవలసియున్నది.

కావున పై ప్రతిపాదనలు కౌన్సిల్ వారి ముందు తగు న్నిర్ణయము నిమిత్తము ఉంచడమైనది.
(పి.ఎం.యు.-టిపి/75160/07).
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.317, తేది: 28-12-2007 నందు వాయిదా వేయడమైనది).

4/333- అధ్యక్షులు శ్రీ వంగవీటి రాధా – రంగా విగ్రహ నిర్మాణ కమిటీ వారు కృష్ణలంక ఫైర్ స్టేషన్ వద్ద, నేషనల్ హైవే ప్రక్కన రెండు బ్రిడ్జిల మధ్య (లేటు) శ్రీ వంగవీటి రాధా గారి విగ్రహం ఏర్పాటుకు అనుమతించ వలసినదిగా దరఖాస్తు చేసుకొని వున్నారు.

ఇందుపై తెలియచేయునది, సదరు స్థలము నేషనల్ హైవే ప్రక్కన, నగరపాలక సంస్థ ఆధీనంలో వున్న కాలువ గట్టు పోరంబోకు స్థలము అయి వున్నది. సదరు రెండు బ్రిడ్జిల మధ్య మహాత్మా గాంధీ రోడ్డు వైపున (లేటు) శ్రీ వంగవీటి మోహన రంగారావు, ఎక్స్-ఎం.ఎల్.ఏ., గారి విగ్రహం వున్నది. సదరు రెండు బ్రిడ్జిల మధ్యన నేషనల్ హైవే వైపున (లేటు) శ్రీ వంగవీటి రాధా గారి విగ్రహం ఏర్పాటుకు అనుమతి కొరకు కోరివున్నారు.

ప్రభుత్వం వారు జి.ఓ.ఎం.ఎస్. నెం.55 (R&B), ది.8-04-2003న గల ప్రభుత్వ ఉత్తర్వులలో విగ్రహాల ఏర్పాటుకు కొని గైడ్‌లైన్స్ జారీచేసి వున్నారు. సదరు గైడ్‌లైన్స్ ప్రకారం జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B), CEO, Local Municipal Body, సూపరింటెండింగ్ ఇంజనీర్ (AP Transco), మొదలైన సభ్యులతో గల కమిటీ సిఫార్సులతో (ప్లాను ఆమోదంతో) ప్రభుత్వం వారి ఆమోదమునకు లోబడి అనుమతి మంజూరు చేయబడును.

కావున కృష్ణలంక ఫైర్ స్టేషన్ వద్ద వున్న రెండు బ్రిడ్జిల మధ్యన నేషనల్ హైవే వైపున (లేటు) శ్రీ వంగవీటి రాధా గారి విగ్రహం ప్రభుత్వం వారి ఉత్తర్వులు జి.ఓ.ఎం.ఎస్. నెం.55, ది.8-4-03 ప్రకారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ మరియు ప్రభుత్వం వారి ఆమోదమునకు లోబడి ఏర్పాటు చేయుటకు కార్పోరేషన్ వారి ఆమోదం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి7-94145/2007).
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.318, తేది: 28-12-2007 నందు వాయిదా వేయడమైనది).

5/334- శ్రీ ఇజ్జాడ అప్పల నాయుడు , 6వ డివిజన్ కార్పోరేటర్ గారు తన ప్రతిపాదనలో నిమ్మతోట సెంటర్, మూడు రోడ్ల జంక్షన్‌లో లేటు బెల్లపు శ్రీరాములు బ్రస్ట్‌సైజ్ విగ్రహం ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించి వున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు తమ తీర్మానము నెం.31/32, ది.25-6-07 లో ట్రాఫిక్‌నకు అంతరాయము లేకుండా అనువైన ప్రదేశము నందు నిర్మించుటకు ప్రతిపాదన ఆమోదించడ మైనదని తీర్మానించి వున్నారు.

ఇందుపై తెలియచేయునది, సదరు విగ్రహం ఏర్పాటుకు ప్రతిపాదించిన జంక్షన్ చంద్ర రాజేశ్వర రావు రోడ్డు అనగా విశాలాంధ్ర రోడ్డు, మాస్టర్ ప్లాన్ ప్రకారం 60 అడుగుల రోడ్డుగా వున్నది. విగ్రహం ఏర్పాటుచేయు జంక్షన్ వద్ద ప్రస్తుతం రోడ్డు 60 అడుగుల రోడ్డుగా వున్నది.

ప్రభుత్వం వారి జి.ఓ.ఎం.ఎస్. నెం.55, ది.8-4-03లో విగ్రహాల ఏర్పాటుపై గైడ్‌లైన్స్ జారీచేసి వున్నారు. సదరు జి.ఓ. ప్రకారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్.అండ్ బి); ఛైర్మన్, లోకల్ మున్సిపాలిటీ; సూపరింటెండింగ్ ఇంజనీర్ (పి.ఆర్.); సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎ.పి.ట్రాన్స్‌కో) మొదలైన వారు ట్రాఫిక్, రోడ్డు వెడల్పు, నీటి మరియు డ్రైనేజి పైపు లైన్స్ మొదలైనవి పరిశీలించి కమిటీ సిఫార్సులతో ప్రభుత్వం వారి ఆమోదమునకు లోబడి అనుమతించవలసి వున్నది.

కావున చంద్ర రాజేశ్వర రావు రోడ్డు (విశాలాంధ్ర రోడ్డు)లోని మూడు రోడ్ల జంక్షన్ వద్ద స్కెచ్‌లో చూపిన విధంగా లేటు బెల్లపు శ్రీరాములు బ్రస్ట్ సైజ్ విగ్రహం జి.ఓ.యం.ఎస్. నెం.55, ది.8-4-03 ప్రకారం జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన గల కమిటీ సిఫార్సుపై ప్రభుత్వం వారి ఆమోదమునకు లోబడి అనుమతించుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-36454/2007).

6/335-కార్పోరేషన్ చట్టములోని 98వ సెక్షను ననుసరించి, విజయవాడ నగరపాలక సంస్థ ది.06.01.2007న తీర్మానము నెం.523, నందు ఈ క్రింది 11 ప్రత్యేక కమిటీలను (సభ్యులతో సహా) ఏర్పాటు చేసియున్నారు.

1) క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ
2) సాంస్కృతిక కార్యక్రమాలు, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ
3) పారిశుద్ధ్య, ఆరోగ్య ప్రత్యేక కమిటీ
4) ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటి
5) రోడ్లు, భవనాలు, డ్రైయినేజి, వంతెనలు,ఫ్లై - ఓవర్లు ప్రత్యేక కమిటి
6) విద్యా విషయక ప్రత్యేక కమిటీ
7) లైటింగ్ ప్రత్యేక కమిటీ
8) మురికివాడల అభివృద్ధి ప్రత్యేక కమిటి
9) నగర సమగ్రాభివృద్ధి ప్రత్యేక కమిటీ
10) మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటి
11) మంచినీటి సరఫరా ప్రత్యేక కమిటి

చట్టములో నిర్ధేశించిన 98వ సెక్షనులోని సబ్ సెక్షను (4) ప్రకారము పై ప్రత్యేక కమిటీలు అందు గల సభ్యుల నుండి ది.09.02.2007న ఒకరిని ఛైర్మన్ గాను మరియొకరిని డిప్యూటి ఛైర్మన్ గాను ఎన్నుకొనబడి, అప్పటి నుండి ప్రత్యేక కమిటీలు నిర్వహించబడుచున్నవి. ప్రత్యేక కమిటీ యొక్క కాల పరిమితి ఒక సంవత్సర కాలము మాత్రమే, కావున సదరు బైలా నెం.4 ప్రకారము 11 ప్రత్యేక కమిటీల కాల పరిమితి ది.08.02.2008 తో ముగియుచున్నది. కావున పైన చెప్పిన ప్రత్యేక కమిటీలు పునరుద్ధరించు విషయముపై తగు నిర్ణయము తీసుకొనవలసినదిగా కోరుచున్న ఆఫీసు సూచన కౌన్సిలు ముందుంచటమైనది.
(ఆర్.సి.యం1. 60316/2005)

**7/336-** 8వ డివిజన్‌లోని పాత పి. అండ్ టి కాలనీ వాసులు పార్కు అభివృద్ధి చేయుటకు అవసరమైన పూర్తి మొత్తము రూ.50,000/-లు కంట్రిబ్యూషన్ క్రింద ఏర్పాటుచేసి పార్కునకు ''గుదె పద్మావతి వి.యం.సి. పార్కు'' గా నామకరణము చేయవలసినదిగా కోరినారు.

కావున, ఆ పార్కునకు ''గుదె పద్మావతి వి.యం.సి. పార్కు''గా నామకరణము చేయు విషయము ఆమోదించుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.హెచ్.1-50715/2007).

**8/337-** 9వ డివిజన్‌లోని విజయనగర్ కాలనీ గృహవాసుల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు పార్కు అభివృద్ధి చేయుటకు అవసరమైన పూర్తి మొత్తము రూ.1,00,000/-లు ''శ్రీమతి వడ్లమూడి భువనేశ్వరి'' గారు కంట్రిబ్యూషన్ క్రింద ఏర్పాటు చేసి పార్కునకు వారి భర్త గారైన ''శ్రీ వడ్లమూడి కుటుంబ రావు'' గారి పేరు పెట్టవలసినదిగా కోరినారు.

కావున, ఆ పార్కునకు ''వడ్లమూడి కుటుంబ రావు వి.యం.సి. పార్కు''గా నామకరణముచేయు విషయమై తగు నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.హెచ్1-71480/2006).

**9/338-** ఎ.పి.ఐ.ఐ.సి. కాలనీ యందు నూతనముగా ఏర్పాటు చేయబడిన పార్కునకు ''ఎ.పి.ఐ.ఐ.సి. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వి.యం.సి. పార్కు'' గా నామకరణము చేయు విషయమును ది.27-10-2007న జరిగిన కౌన్సిల్ సమావేశములో తీర్మానము నెం.275 నందు జిమ్ నిర్మాణము తరువాత నామకరణము చేయుటకు నిర్ణయించినారు. కాని అట్టి ప్రతిపాదన ఏమియును లేదు.

అందుపై సదరు పార్కునకు నీటి సరఫరాను, కాపలాను కమ్యూనిటీ హాలుతోపాటుగా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేయుట వలన కమ్యూనిటీ హాల్ వైపున గోడ నిర్మాణము అవసరము లేదు కనుక మరియు జిమ్ నిర్మాణమునకు సదరు పార్కు నందు స్థలము లేదు, కనుక ఎ.పి.ఐ.ఐ.సి. కాలనీ నందలి పార్కునకు ''ఎ.పి.ఐ.ఐ.సి. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వి.యం.సి. పార్కు'' గా నామకరణము చేయుటకు అనుమతించవలసినదిగా వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి.హెచ్.1-26567/2006).

<u>శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :-

**10/339-** విజయవాడ నగరములో నగరపాలక సంస్థ ఆధ్వర్యములో అనాథ వీధి బాలల సంరక్షణకు వారి సంక్షేమము కొరకు 1997 ఆగష్టు 14న ''ఫోరం ఫూర్ చైల్డ్ రైట్స్'' అను సంస్థను నెలకొల్పి దానికి నగరపాలక సంస్థ మేయరు గారు శాశ్వత అధ్యక్షులు, కమీషనర్ గారు ఒక ఉపాధ్యక్షులు, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్, కార్మిక శాఖ సహాయ కమీషనర్, ఇతర ఆ రంగములో కృషి చేస్తున్న సేవా సంస్థలు, ఇతర పెద్దల భాగస్వామ్యము తో గత పది సంవత్సరములుగా నిర్విరామ కృషి చేస్తుంది.

ఆ సంస్థ ఈ నెల (నవంబరు) నుండి దశమ వార్షికోత్సవాలను నగరములోనే గాక జిల్లాలో ఇతర ప్రాంతములలోను నిర్వహించి వీధి బాలల సంరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనను మరింత కట్టుదిట్టం చేయుటకు విస్తృత కార్యక్రమాలు నిర్వహించనుంది. ఇది వ్యయ ప్రయాసాలతో కూడినదైనది. గనుక ఈ సంవత్సరము ఈ సంస్థకు ప్రత్యేక గ్రాంటుగా రూ.2,00,000/-లను ఇకనుండి ప్రతి సంవత్సరము రూ.1,00,000/-లు ఇచ్చి ప్రోత్సహించుటకు, ప్రతి సంవత్సరము సేవా సంస్థలలోని వీధి బాల బాలికలందరికీ యధా విధిగా రెండు జతల దుస్తులు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది (2007-2008 వార్షిక బడ్జెట్‌లో ఈ పద్దు క్రింద రూ.5.00 లక్షలు కేటాయించబడినది).
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.305, తేది: 28-12-2007 నందు వాయిదా వేయడమైనది).

<u>శ్రీ ఖాదర్, 27వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :-

**11/340-** 27వ డివిజన్‌లోని క్రాంబే రోడ్డు మొదట్లో ట్రాఫిక్‌నకు ఎటువంటి అంతరాయము కలుగకుండా స్థానిక ప్రజల సలహా, సంప్రదింపులతో మాజీ ప్రధాని కీ॥ శే॥ శ్రీ ''రాజీవ్ గాంధీ'' గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ వారు ముందుకు వచ్చినారు. విగ్రహాన్ని నెలకొల్పుటకు అనుమతి కోరుతూ ప్రతిపాదించటమైనది.
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.314, తేది: 28-12-2007 నందు వాయిదా వేయడమైనది).

12/341- 27వ డివిజన్‌లోని క్రాంబే (CROMBWAY) రోడ్డుగా పిలువబడుతున్న రోడ్డుకు మాజీ కౌన్సిలర్, విజయవాడ మాజీ మున్సిపల్ ఛైర్మన్ యస్.యం.ఏ., ఖుద్దూస్ ( KHUDDUS ) గారి రోడ్డుగా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.315, తేది: 28-12-2007 నందు వాయిదా వేయడమైనది).

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

13/342- విజయవాడ నగరంలో నగరపాలక సంస్థ పునరావాసం కల్పించబడిన ప్రాంతాల రిజిస్ట్రేషన్ మరియు రెవిన్యూ, కొండ పోరంబోకు ప్రాంతాల రిజిస్ట్రేషన్‌కు సత్వరమే చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

14/343- నగర పరిధిలో రిజిస్టర్డు డాక్యుమెంట్ కలిగియుండి ఇళ్లు కొనుగోలు, అమ్మకాలు జరిపినపుడు, పేరు మార్చుకొనుటకు వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. దీని వలన మధ్య తరగతి, సామాన్యులపై అధిక భారం పడింది. అందువలన పాత పద్దతిలో మొదటి లక్ష రూపాయలకు రూ.250/-లు చొప్పున, ఎంత విలువ వున్నప్పటికి రూ.310/-లు మించి వసూలు చేయరాదని ప్రతిపాదించడమైనది.

శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

15/344- అజిత్‌సింగ్ నగర్ ప్రాంతములో వున్న శ్రీరామ్ ఎనర్జీ ప్లాంటువల్ల పొగ మరియు దుమ్ము వస్తుంది. ప్లాంటు ప్రక్కనే చెత్త డంప్ చేశారు. ఆ చెత్త కూడా ఈ మధ్య తగులబడి పొగ మరియు మంటలు వచ్చుచున్నవి. ప్రస్తుతము ఈ ప్రాంతములో జనాభా పెరగటం మనకు తెలిసిన విషయమే, పొగ మరియు దుమ్ముతో ప్రజలు అనారోగ్యము నకు గురి అవుచున్నారు. కనుక ఈ ప్లాంటు ఇచ్చట నుండి వేరొక చోటికి తరలించవలసినదిగా ప్రతిపాదించడ మైనది.

16/345- అజిత్‌సింగ్ నగర్ డాబా కొట్ల సెంటర్ ఓ.డి.ఎ. కాలనీకి ఆనుకొని కార్పోరేషన్ వారి స్థలము 20 గజములు వున్నది. ఆ స్థలము నిరుపయోగము. ఆ స్థలములో మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ ప్రజలకు చాటి చెప్పిన మహా మనిషి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహము, ఎన్.టి.ఆర్. అభిమానుల స్వంత ఖర్చులతో నిర్మాణం చేసి విగ్రహం పెట్టుటకు అనుమతించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

17/346- ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ వారు విడుదల చేసిన జి.ఓ. నెంబరు : 901, తేది: 31-12-2007 ప్రకారము బి.ఆర్.ఎస్. పథకం నగరంలో అమలు చేయుట గురించి కొన్ని సందేహాలు చర్చించాలని ముఖ్యంగా సెక్షన్-13 ప్రకారం నగరపాలక సంస్థకు 70%, అర్బన్ డెవలప్‌మెంట్ వారికి 30% ఇవ్వాలని వున్నది. నగరములో వసూలు చేయబడుచున్న ఫీజులలో యు.డి.ఎ., వారికి 30% ఇవ్వడానికి నిరాకరిస్తూ, జి.ఓ.లో మార్పు చేయాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

18/347- భవనాలు, లే-అవుట్లు, క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ. యం.యస్. నెం.901, 902లలో అనేక అంశాలు ప్రజలకు ఆమోదయోగ్యంగా లేనందున ఆ జి.ఓ.లలో సమూలమైన మార్పులు చేయాలని, అపరాధ రుసుమును 1998 నాటి బి.ఆర్.ఎస్. పథకం స్థాయికి తగ్గించాలని, 200 చదరపు గజాల లోపు నిర్మించిన ఇళ్లు అన్నింటికీ అపరాధ రుసుం నుండి మినహాయింపు యివ్వాలని, ఈ పథకం నిర్బంధంగా కాకుండా, స్వచ్ఛంధ పథకంగా మార్పు చేయాలని, అపరాధ రుసుమును హైదరాబాద్‌తో సమానంగా కాకుండా, ఇతర కార్పోరేషన్లు, మున్సిపాలిటీలకు సమానంగా మన నగరాన్ని ఉంచాలని మరియు నగరాన్ని జోన్లుగా విభజించి రేట్లు నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

19/348- విజయవాడ నగరపాలక సంస్థ జరుపు ఉత్తర, ప్రత్యుత్తరాలు, అభివృద్ధి పనులు, ప్రణాళికలు, సమాచారములు ది.26-01-2008 (గణతంత్ర దినోత్సవం) నుండి తెలుగులో ప్రచురితమగునట్లు తగు చర్యలు చేపట్టవలసిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ దాసరి దాస్ ప్రకాష్, 16వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

20/349- 15, 16 డివిజన్లలోని ముఖ్యమైన స్కూల్స్ వద్ద అనగా ఆర్.సి.యం. స్కూలు, ఎక్సలెంట్ బాల ప్రశాంతి కాన్వెంట్, సిద్దెం కృష్ణా రెడ్డి రోడ్డులోని కెన్ కాన్వెంట్, అలాగే సిద్దెం కృష్ణా రెడ్డి రోడ్డులోని విజయ కృష్ణా కాన్వెంట్ దగ్గర స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

21/350- స్థానిక చలసాని నగర్ 16వ డివిజన్ నందు మాలపోలు బాలస్వామి వీధిలో 10 కుటుంబాలకు డోర్ నెం.41-28/4-55 వద్ద హ్యాండ్ బోర్ ఏర్పాటుకై ప్రతిపాదన.

22/351- మేరిమాత గుడి రోడ్డులో బత్తుల రాజు ఇంటి వద్ద హ్యాండ్ బోర్ ఒకటి ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

23/352- మేరిమాత గుడి రోడ్డులోని షేక్ బాజి ఇంటి వద్ద (సాయి బాబా పబ్లిక్ స్కూలు) హ్యాండ్ బోర్ ఒకటి ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

24/353- చలసాని నగర్ 15, 16 డివిజన్ ప్రాంతములలో ఇంటి పన్ను, కొనుగోలుదారులకు ఇప్పటి వరకు మార్చుట లేదు. కావున కొనుగోలుదారులకు ఇంటి పన్ను మార్చుకొనుటకు సౌకర్యము కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

25/354- పునరావాస ప్రాంతమైన చలసాని నగర్ (రాణిగారి తోట) ప్రాంతవాసుల ఇళ్ళకు అనేక ఆందోళనల ఫలితంగా నామమాత్రపు ధరతో ఇండ్ల పట్టాలిచ్చి రిజిస్ట్రేషన్ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం నెం.1567 జి.ఓ. ఇచ్చియున్నది. తక్షణమే ఈ యొక్క జి.ఓ.ను Complement చేయాలని,

అదే విధముగా విజయవాడ నగరములోని కొండ ప్రాంత రెవిన్యూ ప్రభుత్వ పోరంబోకు స్థలాలను ఆక్రమించుకొని వేలాది మంది నిరుపేద కుటుంబీకులు అనాదిగా జీవిస్తున్నారు. వారికి కూడా సదరు జి.ఓ. వర్తింపజేసి ఇండ్ల పట్టాలిచ్చి నామమాత్రపు ధరతో రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

26/355- భవన నిర్మాణాల ఫినలైజేషన్ కోసం ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ.యం.యస్. నెం.901, 902లు ప్రజలపై తీవ్ర భారాలు మోపే విధంగా ఉన్నందున తక్షణమే ప్రభుత్వం ఈ జి.ఓ.లను సమూలంగా మార్పులు చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి పెన్మత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

27/356- 53వ డివిజన్, అజిత్ సింగ్ నగర్ ప్రాంతములోని యం.కె. బేగ్ స్కూల్ ఎదురుగా గల రోడ్డు ఇప్పటికే చల్లగాలి ఐజయ్య వీధిగా పిలువబడుతున్నది. సింగ్ నగర్ ఏర్పడిన నాటి నుండి స్థానిక పెద్దగా పలు సమాజ సేవా కార్యక్రమాలలో తనదైన పాత్రను పోషిస్తూ స్థానిక ప్రజల మన్ననలు పొంది స్వర్గస్తులైన శ్రీ చలగాలి ఐజయ్య గారి స్మరణార్థం స్థానిక ప్రజల కోరిక మేరకు ఇప్పటికే ''చలగాలి ఐజయ్య వీధి''గా పిలువబడుతున్న ఈ వీధికి ఇదే పేరును కంటిన్యూ చేయవలసినదిగా ప్రతిపాదన.

28/357– 53వ డివిజన్, అజిత్ సింగ్ నగర్ 19బి బ్లాక్ ప్రక్కన గల నగరపాలక సంస్థ ఖాళీ స్థలంలో ఏర్పాటు చేయబడిన ఉద్యానవనానికి ప్రజా నాయకుడిగా, స్నేహశీలి గా మృదు స్వభావిగా పేరెన్నికగన్న మాజీ కార్పోరేటర్ శ్రీ తమ్మిన దుర్గారావు పేరును ఈ ఉద్యానవనానికి నామకరణం చేయవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి వీర్ల వరలక్ష్మి, 57వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :–

29/358– 57వ డివిజన్‌లో ఒక్క బ్యాంక్ (ఆంధ్రా బ్యాంకు) కలదు. దాని వలన ప్రజలు మరియు డ్వాక్రా గ్రూపుల వారు అనేక మంది వున్నారు. కాబట్టి మరియొక బ్యాంకును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :–

30/359– జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. పథకంలో భాగంగా గృహ నిర్మాణానికి లబ్దిదారుల జాబితాను తక్షణమే విడుదల చేయాలని, 10 రోజులలో లబ్దిదారుల ఫొటోలు తీసే కార్యక్రమం పూర్తి చేయుటకు, లబ్దిదారుల శాంక్షను లెటర్లు అందజేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

31/360– వృద్దాప్య పెన్షన్లు, బ్యాంకుల ద్వారా పంపిణీ చేసినప్పటికీ, ప్రతి డివిజన్ నందు కూడా స్థానికంగా అనారోగ్యంగా ఉన్న వారికి, బ్యాంకులో తీసుకొనని వారికి ప్రత్యామ్నాయ మార్గంగా పెన్షన్లు పంపిణీ చేయుటకు కూడా తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

32/361–పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్, నగరపాలక సంస్థను ప్రైవేటీకరణ చేయాలనే విధానమును, ప్రైవేట్ వ్యక్తులకి ఈ సెక్షన్ బాధ్యతలను అప్పగించరాదని కోరుతూ ప్రతిపాదించడమైనది.

33/362–తెల్ల కార్డు ఉండి వాటర్ కుళాయి కనెక్షన్ తీసుకున్న పేదలందరికీ ఆస్తి పన్నుతో సంబంధం లేకుండా నెలకు వాటర్ ఛార్జీ రూ.40/–లు మాత్రమే వసూలు చేయు విధంగా తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

34/363– నగరపాలక సంస్థ బడ్జెట్‌లో యస్.సి., యస్.టి., మహిళా సంక్షేమానికి మురికివాడల అభివృద్ధికి నిబంధనలకు అనుగుణంగా జరిగిన కేటాయింపుల నుండి తగు కార్యక్రమాలు చేపట్టేందుకు నిధుల వినియోగింపై పర్యవేక్షణ చేయుటకు ప్రజా ప్రతినిధులతో, అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆయా నిధులతో జరిగే పనులు, కార్యక్రమాల నిర్వహణ కొరకు ప్రత్యేక యంత్రాంగాన్ని నియమించుటకు తగు చర్యలు చేపట్టవలసినది గా ప్రతిపాదించడమైనది.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :–

35/364–14వ డివిజన్ రామలింగేశ్వర నగర్‌లోని ఆర్.ఎస్. నెం.43 నందు ఉన్న 4.52 సెంట్లు కృష్ణా రివర్ పోరంబోకు స్థలంలో 1.66 సెంట్ల స్థలం హిందూ శ్మశాన వాటికదనియు, 0.50 సెంట్లు లారీల పార్కింగ్ కొరకు మరియు 2.02 సెంట్లు స్థలం క్రిష్టియన్ బరియల్ గ్రౌండ్ కొరకు ఇచ్చినారని ది.28–12–2007న జరిగిన కౌన్సిల్ సమావేశములోని 16వ ప్రశ్నకు సమాధానముగా చెప్పినందున, పైన చెప్పిన 4.52 సెంట్ల స్థలంలో ఇప్పుడున్న హిందూ శ్మశాన వాటికకు (20 సెంట్లు) పడమరగా 50 సెంట్లు మాత్రమే మెరక ప్రాంతంగా ఉండి, మిగతాది ఆఫీసు వారు సూచించిన ప్రాంతం అంతా గత 10 సంవత్సరములుగా విజయవాడ నగరములోని చెత్తను తరలించి మెరకచేసినటువంటి ప్రాంతం 1996కు పూర్వం ఆ ప్రాంతం అంతా కృష్ణా బ్యారేజ్ నుంచి వదలబడిన నీరు దిగువ ప్రాంతాలకు పారుతూ ఉండేది. కృష్ణా నదికి వరదలు వచ్చినప్పుడు ఇప్పుడు వేస్తున్న చెత్త వరద ప్రవాహ వేగానికి కొట్టుకొనిపోయి ఆ ప్రాంతం అంతా నీటి గుంటలు ఏర్పడుచున్నవి. మరల వర్షా కాలం పోయిన తరువాత ఆ ప్రాంతం అంతా చెత్తతో పూడ్చుట జరుగుచున్నది. పై విషయాలన్నీ ఆఫీసు వారు పరిశీలించకుండా మరియు పైన ప్రాంతాలలో కరకట్ట నిర్మాణం కూడ అమలులో ఉన్నందున కరకట్ట నిర్మాణానికి మార్కింగ్ చేసిన తరువాత మిగిలివున్న స్థలాన్ని మాత్రమే హిందూ, క్రిష్టియన్, లారీల పార్కింగ్‌ల కొరకు మరియు ఇతర అవసరాలకు వినియోగించవలసినదిగాను ప్రతిపాదించడమైనది.

**36/365–** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు విడుదల చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం.**901** ఎం.ఏ., నందు అనధికార నిర్మాణముల ను మరియు అనుమతి పొందిన ప్లానులకు విరుద్ధముగా నిర్మించిన భవనములకు అపరాధ రుసుము వసూలుచేసి క్రమబద్ధీకరించుటకు నిర్ణయించినారు. జి.ఓ.లో ఉదహరించిన రేట్లు చాలా ఎక్కువగా వున్నవి. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్ నగరాలకు ఒకే విధమైన రేట్లను పొందుపరిచినారు. విశాఖపట్నం, హైదరాబాద్ నగరాలు విజయవాడ నగరంలో కంటే ఎక్కువ జన సాంద్రత మరియు పారిశ్రామికంగాను, ఆర్థికంగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు ఎన్.ఆర్.ఐ.లు అనేక రకములైన విదేశీ సంస్థలు వ్యాపారాలు నిర్వహించు చున్నటువంటి ప్రాంతాలు, అలాంటి ప్రాంతాలతో విజయవాడ నగరాన్ని పోల్చవద్దని, ముఖ్యంగా విజయవాడ నగరం వ్యవసాయ ఆధారిత మరియు బీద, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నివసిస్తున్న ప్రాంతం అయినందున విజయవాడ నగరానికి ప్రత్యేకమైన రేట్లను వర్తింపజేస్తూ మరియు విజయవాడ మొత్తానికి ఒకే రకమైన రేట్లను కాకుండా ప్రాంతాల వారీగా ప్రాపర్టీ ట్యాక్స్‌లు ఏ విధంగా జోన్స్‌చేసి, టాక్స్ విధించినారో ఆ రకంగా జోన్‌లు వారీగా, ప్రాంతాల వారీగా రేట్లను నిర్ణయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ మహదేవు అప్పాజీ రావు, **38**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :-

**37/366–** విజయవాడ నగరమును పర్యాటక నగరముగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతో వున్నది. నగరము నడి బొడ్డున ఉన్న గాంధీ పర్వతమును అభివృద్ధిచేసి, నగర ప్రజలకు మరియు సందర్శకులకు అందుబాటులో ఉండేటట్లుచేసి, మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధిపరచుటకు గాంధీ పర్వత సంస్థ వారిని లేదా టూరిజం వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్–అఫిషియో మెంబర్లకు.

నకలు:–స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కో–ఆప్టెడ్ మెంబర్లకు,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

ది.01-02-2008 శుక్రవారము ఉదయము గం.10.30 ని॥లకు జరుగు
సాధారణ సర్వ సభ్య సమావేశమునకు కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

...

38/367- విజయవాడ నగరపాలక సంస్థచే 99 స్కూళ్లను నిర్వహించబడుచున్నవి. వీటి నిర్వహణ కొరకు మన కార్పోరేషన్‌నకు ఒక ఉప విద్యా అధికారి పోష్టును జి.ఓ.యం.యస్. నెం.529 ఎం.ఏ., తేది: 11-9-89 ద్వారా ప్రభుత్వము వారు మంజూరుచేసి యున్నారు.

సదరు పోష్టును జి.ఓ. ప్రకారము మన కార్పోరేషన్ స్కూళ్లలో పనిచేస్తున్న సీనియర్ హెడ్ మాష్టరుల జాబితా నుండి ఒకరిని ప్రమోషన్ పద్ధతిపై నియమించవలసి యున్నది. ఇందు కొరకు ముగ్గురు సీనియర్ హెడ్ మాష్టరుల పేరులను కౌన్సిల్ వారి ఆమోదముతో ప్రభుత్వమునకు పంపవలసియున్నది. సదరు జాబితా లోని పేర్లను ప్రభుత్వము వారు పరిశీలించి, అందులోని ఒకరిని ఉప విద్యా అధికారిగా నియమించవలసి యున్నది.

మన కార్పోరేషన్ స్కూళ్లలో ప్రస్తుతము క్రింద పేర్కొనబడిన వారు ప్యానల్ హెడ్ మాష్టరులుగా పనిచేస్తున్నారు.

| వ. నెం. | పేరు/కేడరు/స్కూలు | పుట్టిన తేది | ప్యానల్ హెచ్.ఎమ్.గా పనిచేస్తున్న తేది | రిటైర్‌మెంట్ తేది | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| 1. | శ్రీమతి కె. నీలిమాదేవి, ప్యానల్ హెడ్ మిష్టరస్ టీ.ఎం.ఆర్.సి. ఎం.సి. హైస్కూల్ | 25-12-1959 | 01-01-2005 | 31-12-2017 | -- |
| 2. | శ్రీ ఎ.ఎల్.ఎన్.మూర్తి, ప్యానల్ హెడ్ మాష్టర్ ఎ.పి.ఎస్.ఆర్.ఎం.సి. హైస్కూలు | 12-06-1950 | 29-12-2004 | 30-06-2008 | తమకు ఉప విద్యా అధికారి పోష్టు, ప్రమోషన్ అవసరము లేదని వ్రాత పూర్వకముగా తెల్పియున్నారు. |
| 3. | శ్రీ కె.దుర్గా ప్రసాద్ ప్యానల్ హెడ్ మాష్టరు ఎ.కె.టి.పి.ఎం.సి. హైస్కూల్ | 12-12-1958 | 29-12-2004 | 31-12-2016 | -- |
| 4. | శ్రీ ఆర్.శ్రీధర్ ప్యానల్ హెడ్ మాష్టరు ఎస్.టి.వి.ఆర్. ఎం.సి. హైస్కూల్ | 01-07-1950 | 08-11-2005 | 30-06-2008 | -- |

కావున పైన పేర్కొనబడిన నలుగురు ప్యానల్ హెడ్ మాష్టరుల పేరులను ప్రభుత్వమునకు సిఫార్సుచేస్తూ వారిలో ఒకరిని ఉప విద్యా అధికారిగా నియమించవలసినదిగా ప్రభుత్వమును కోరుతూ తీర్మానించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు వారి సూచనను చదవడమైనది. (ఆర్.సి.సి1-2541/99).

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

...

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

39/368-డ్వాక్రా పొదుపు గ్రూప్‌లకు ఐ.కె.పి. ప్రకారం 6 నెలలు గడువు పూర్తి కాగానే రుణం మంజూరు చేస్తామని ప్రకటించిన విధంగా గడువు పూర్తియి సక్రమంగా నిర్వహించుకొంటున్న గ్రూప్‌లకు రుణం మంజూరుకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ జి.కోటేశ్వర రావు, 29వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

40/369-విద్యాధరపురం - భవానీపురం ప్రాంత ప్రజల అవసరాలకు విద్యాధరపురం హిందూ శ్మశాన వాటిక ప్రాంతంలో (కృష్ణా నది ఒడ్డున) కర్మల భవన్ నిర్మాణం చేయవలసినదిగాను, శ్మశాన వాటిక కూడా లోతట్టుగా ఉండుట వలన వర్షం వస్తే నీరు నిల్చిపోవుచున్నది. ఆ సమయంలో వచ్చే శవాలను పూడ్చిపెట్టటం కూడా ఇబ్బందిగా ఉంటుంది. కావున ఈ శ్మశాన వాటికలో మెరకచేసి అభివృద్ధి చేయుటకు తక్షణ చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

41/370-విజయవాడ నగరపాలక సంస్థలో పి.ఆర్.ఓ. సెక్షన్‌లో నిబంధనలు ఉల్లంఘించి చట్ట విరుద్ధముగా ప్రైవేట్ వారిని నియమించడంపై వారికి అధికారిక సౌకర్యాలు కల్పించడాన్ని వ్యతిరేకిస్తూ, ఈ నియామకాన్ని తక్షణం రద్దుచేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

42/371-నగరంలో వృద్ధాప్యపు పింఛన్‌లు రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు వయో వృద్ధులకు ఇంటింటికీ పోస్టు ద్వారా పంపిణీచేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

43/372-విజయవాడ నగరంలో డ్రైయిన్లలో సిల్టు పేరుకుపోవడం, చెత్త కుండీలలో చెత్త పేరుకుపోవడం వలన దోమల సమస్య తీవ్రంగా ఉన్నది. దోమల సమస్య పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

44/373-విజయవాడ సింగ్ నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీరామ్ ఎనర్జీ ప్లాంటు వద్ద చెత్త నుండి దట్టమైన పొగ, మంటలు ఏర్పడి చుట్టు ప్రక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున స్థానిక ప్రజల ఇబ్బందుల రీత్యా శ్రీరామ్ ఎనర్జీ ప్లాంటుని నగరం వెలుపలకి తరలించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

45/374-పారిశుద్ధ్య నిర్వహణలో మెరుగైన సేవలందిస్తున్న డ్వాక్రా, సి.ఎం.ఇ.వై., కార్మికులను ఆయా డివిజన్లలో యధాతథ స్థితిలో కొనసాగించేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్–88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

...

46/375- శ్రీ శిష్టా శ్రీరామ మూర్తి గారు ది. 26.11.2001నాటి తన అర్జీలో మహాత్మా గాంధి రోడ్డు ఫేజ్-1 రోడ్డు వెడల్పు చేయు సమయములో తనకు గల 108. చ.గ. లు స్థలములో 80.50 చ.గ.లు ఎఫెక్టు అయినందున, 2007వ సం.ము ఫిబ్రవరి నెలలో ఈ క్రింది షరతులతో అత్యంత విలువైన భూమిని కార్పోరేషనుకు యిచ్చుటకు అంగీకరించినారియూ.

1) స్ట్రక్చరల్ కాంపెన్సేషన్
2) ఎఫ్.ఎ.ఆర్. బాండ్
3) కుందావారి కండ్రిక యందు స్థలము కేటాయించుట.

కావున తనకు పై షరతుల ప్రకారముగా కండ్రికలో ప్లాట్లు ఎలాట్ చేసి రిజిస్ట్రేషన్ చేయగోరియున్నారు. వారు కోరిన విధముగా రూ. 1,45,927/-లు (స్ట్రక్చరల్ కాంపెన్సేషన్) చెల్లింపబడినది.

అందుపై శ్రీ యస్. శ్రీరామమూర్తి గారు పై షరతులతో కూడిన అంగీకారము యిచ్చినందున సదరు షరతులను అంగీకరించి యం.జి.రోడ్డు వెడల్పు నందు 85.50 చ.గ. అర్జీదారు స్థలమును తీసుకొని కండ్రిక ఎల్.పి. నెం. 1/88 నందు అర్జీదారు కోరిన విధముగా 6 ప్లాట్లు (ప్లాటు నెం.లు 2104 నుండి 2109 - 40 చ.గ. x 6 = 240 చ.గ.లు) ఇచ్చుటకు ప్రతిపాదనలు తయరుచేయడమైనది. ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారము కేటాయించదలచిన స్థలము విలువ రూ. 2,16,000/-లు కాగా స్థల యజమాని రోడ్డు వెడల్పు చేయుటకు కార్పోరేషన్ వారికి ఇచ్చిన స్థలము విలువ రూ. 18,81,000/-లు. కావున మిగిలిన స్థలము విలువకు అనగా 75.69 చ.మీ. లకు ఎఫ్.ఎ.ఆర్. బాండు జారీ చేయుటకు ప్రతిపాదించబడినది.

కావున పై కారణముల దృష్ట్యా శ్రీ శిష్టా శ్రీరామమూర్తి గారికి కుందావారి కండ్రిక నందు ఎల్.పి. నెం. 1/88 నందలి ప్లాటు నెం. 2104 నుండి 2109 వరకూ అనగా 240 చ.గ.లు కార్పోరేషన్ వారికి చెందిన స్థలమును కేటాయించుటకు ప్రతిపాదనలు స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.

పై విషయములను చర్చించిన పిదప స్థాయీ సంఘము వారు తమ తీర్మానము నెం. 375, ది. 25.1.2008న ఆమోదించియున్నారు. సదరు సమావేశము నందు హాజరైన గౌరవ 5వ వార్డు కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి కె.శ్రీదేవి గారు తమ డిసెంట్ నోట్ నందు శ్రీశిష్టా శ్రీరామమూర్తి అను వ్యక్తి ఎం.జి.రోడ్డు వెడల్పు చేసిన సంధర్భముగా స్థలము నష్టం జరిగినందులకు నష్టపరిహారం చెల్లించుటకు నగరపాలక సంస్థ అధికారులు ఈ అంశము నందు సూచించిన కుందావారి కండ్రిక నందు ఎల్.పి. నెం. 1/88 నందలి స్థలము స్థానిక ప్రజలకు ఉపయోగపడు స్థలముగా ఉన్నందున ఆ స్థలము నష్టపరిహారముగా కేటాయించకుండా ఇతర ప్రాంతాలలో మరో స్థలము కేటాయించుటకు తగు చర్యలు చేపట్టి ఈ అంశము నందు సూచించిన స్థలమును నగరపాలక సంస్థ ప్రజాప్రయోజనాలకు ఉపయోగించాలని తెలిపియున్నారు.

అందుపై, శ్రీ శిష్టా శ్రీరామమూర్తి గారికి చెందిన అత్యంత విలువైన 85.50 చ.గ.ల స్థలము మహాత్మాగాంధి రోడ్డు ఫేజ్-1 విస్తరణ సంధర్భముగా విజయవాడ నగరపాలక సంస్థ వారికి షరతులతో కూడిన అంగీకారముతో అప్పగించియున్నారు. సదరు స్థలము నందు విజయవాడ నగరపాలక సంస్థ వారు రోడ్డు విస్తరణ నిమిత్తము డ్రైన్ నిర్మాణము కూడా పూర్తిచేసియున్నారు. శ్రీ శిష్టా శ్రీరామమూర్తి గారికి చెందియున్న స్థలము విలువ మార్కెట్ రేటు ప్రకారము రూ. 18,81,000/-లు అయి వున్నది. కానీ విజయవాడ నగరపాలక సంస్థ వారు దానికి ప్రత్యామ్నాయముగా నగర శివారు ప్రాంతములోని కుందావారి కండ్రిక నందు యున్న విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఇండ్ల స్థలము ఎల్.పి. నెం. 1/88 నందలి ప్లాటు నెం.లు 2104 నుండి 2109 వరకూ అనగా 240 చ.గ.లు కేటాయించుటపై విజయవాడ నగరపాలక సంస్థ చట్టము నందలి సెక్షను 148 (3) ననుసరించి ఏదైనా ఆస్థిని ధఖలు చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదముతో ప్రభుత్వమునకు ప్రతిపాదన పంపవలసియున్నందున తగు నిర్ణయము కోరుచూ కౌన్సిల్ వారి ముందు వుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.జి2-62693/05).

47/376- పటమటలో గురునానక్ రోడ్డు నుండి పంట కాలువ రోడ్డు వరకూ ఫన్‌టైమ్ క్లబ్ నకు ప్రక్కగా మాస్టర్ ప్లాను లో ప్రతిపాదించబడియున్న 80 అడుగులు వెడల్పు గల రోడ్డు నందు ఇప్పటి వరకు నిర్మించబడియున్న రోడ్డును పంట కాలువ రోడ్డు వరకూ పొడిగించుటకు గాను పంటకాలువ జంక్షను వద్ద గల స్థల సేకరణ అవసరమై యున్నది. సదరు రోడ్డు కనెక్షనుకు అవసరమగు స్థలమును స్థల యజమానులైన శ్రీ మల్లినేని వెంకటేశ్వరరావు మరియు 8 మంది యితరుల నుండి సేకరించవలసియున్నది. సదరు స్థల యజమానులు తమకు గల 2050 చ.గ. స్థలము (234 X 80 ) నందు 520 చ.గ. స్థలము (234 X 20) ను ఉచితముగా ఇచ్చుటకు అంగీకరించియున్నారు. ఇంకనూ అవసరమగు 1566 చ.గ. స్థలము (234 X 60) ను వారి నుండి తీసుకొని అదే లొకాలిటీలో అంతే వైశాల్యము గల స్థలమును గుణదల, పటమట ప్రాంతముల లోని లే-అవుట్ ఖాళీ స్థలములను గుర్తించి, 80 అడుగులు రోడ్డు వెడల్పు చేయుటకు సేకరించబోవు స్థలమునకు ప్రత్యామ్నాయముగా స్థల యజమానులకు వారు వారియొక్క మిగిలిన 520 చ.గ.లు స్థలమును ఉచితముగా కార్పొరేషనుకు రిజిష్టరు చేసి యిచ్చు షరతును విధిస్తూ ప్రభుత్వము వారి అనుమతితో సదరు స్థల యజమానులకు బదలాయించుటకు ఇదివరలో కౌన్సిల్ వారి అనుమతి కొరకు ఉంచగా కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం. 187, ది. 24.9.98 మరియు తీర్మానము నెం. 265, ది. 3.12.98 నందు ఆఫీసు ప్రతిపాదనను ఆమోదించియున్నారు.

అందుపై సదరు ప్రతిపాదనను ఆమోదము నిమిత్తము ప్రభుత్వము వారికి ఈ కార్యాలయము లేఖ తేది: 1.3.99 ద్వారా పంపడమైనది. అందుపై ప్రభుత్వము వారు తమ మెమో నెం. 6250/ఎన్1/99-1ఎం.ఏ. ది. 18-6-99లో ప్రజోపయోగములకు లే-అవుట్‌లలో ప్రతిపాదించబడిన స్థలములను ఇతరులకు యిచ్చుటలో కొన్ని న్యాయపరమైన చిక్కులు వున్నవనియూ, కావున ఈ క్రింది సూచనలు ప్రకారము చర్యలు తీసుకొనవలసినదిగా కోరియున్నారు.

1) స్థల యజమానులకు స్థలమునకు చెల్లించవలసిన ఖరీదు చెల్లించి స్థలమును పొందుట.
2) ఇతర మునిసిపల్ స్థలములను (లే-అవుట్ ఓపెన్ స్పేస్‌లు కాకుండా) వ్యక్తుల నుండి తీసుకొనబడు స్థలమునకు సమానమైన మార్కెట్ రేటును నిర్ణయించి తీసుకొనుట.

అందుపై సదరు ప్రభుత్వము వారి ఆదేశముల మేరకు స్థల యజమానులను రోడ్డుకు కావలసిన స్థలము రిజిస్ట్రేషను రేటు చ.గ.నకు రూ. 2200/-లు చొప్పున స్థలము యిచ్చు విషయములో అంగీకారము తెలియపరచవలసినదిగా ది. 30.8.99 నాటి ఈ కార్యాలయము లేఖ ద్వారా స్థల యజమానులను కోరడమైనది. కానీ సదరు స్థల యజమానులు పై ప్రతిపాదనను సమ్మతించక మరల ప్రభుత్వము వారికి ప్రతిపాదన పంపవలసినదిగా కోరియున్నారు. అట్లు ప్రభుత్వము వారికి మరల ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వము వారు వారి మెమో నెం. 6256/ఎన్1/99/3, ది. 14.3.2000 ద్వారా సదరు ప్రతిపాదనను అమోదింపక త్రిప్పి పంపియున్నారు.

కావున ప్రభుత్వము వారి నిర్ణయమును స్థల యజమానులకు తెలియజేస్తూ పై ఆఫీసు ప్రతిపాదనను అంగీకరించవలసినదిగా వారిని ఈ కార్యాలయము లేఖ ది. 28.11.2000 ద్వారా తుదిసారిగా కోరడమైనది.

సదరు స్థల యజమానులు ఈ కార్యాలయమునకు ది. 30.1.2001న వ్రాసిన లేఖలో గతములోనే తాము తమకు గల మొత్తము 2210 చ.గ.లు స్థలములో 80 అడుగులు రోడ్డునకు అవసరమగు స్థలము 2080 చ.గ. లలో 520 చ.గ.లు స్థలమును 80 అడుగులు మాస్టరు ప్లాను రోడ్డు నిర్మాణము నిమిత్తము ఉచితముగా యిచ్చుటకు అంగీకరించినామని మరియు 1560 చ.గ. నగరపాలక సంస్థ స్థలము మార్పిడి పద్ధతి ద్వారా యిచ్చుటకు అంగీకరించినామని కానీ సదరు 1560 చ.గ.లు స్థలము చ.గ. ఒక్కంటికి రూ. 2200/-లు రేటు నిర్ణయించి స్వాధీనము చేసుకొనుటకు అంగీకారయోగ్యము కాదని చ.గ. రూ.5,000/-లు రేటు నిర్ణయించి మొత్తము స్థలము 2210 చ.గ.లు తీసుకొనవలసినదిగానూ (అందులో 130 చ.గ.లు స్థలము నగరపాలక సంస్థ వారికి 80 అడుగులు రోడ్డు నిర్మాణము నిమిత్తము అవసరము లేదు) లేదా అంతే స్థలము విలువనకు సరిపడు స్థలము కేటాయించవలసినదిగా కోరియున్నారు.

మరియు ది. 29.12.2000 గల లేఖలో స్థల యజమానులు వారికి వి.యం.సి. సిబారు డిస్నీ ల్యాండు ప్రక్కన గల నగరపాలక సంస్థ స్థలమును వారిచే నగరపాలక సంస్థ వారికి స్వాధీనము చేయబడు స్థలమునకు బదులుగా అంతే విలువ గల స్థలమును కేటాయించవలసినదిగా కోరియున్నారు.

కానీ నగరపాలక సంస్థ వారు పేద ప్రజల పునరావాసము నకు గాను చాలా కాలము క్రితము మాచవరం గ్రామములో 102 ఎకరములు సేకరించియున్నారు. దానిలో చాలా భాగము పేద ప్రజల ఇండ్ల నిర్మాణమునకు , రైల్వే వారికి యిచ్చుటకు డిస్నీ ల్యాండ్ వారికి కొంత భాగము కేటాయించుటకు సరిపోయినది. నగరపాలక సంస్థ ఇంకను పేద ప్రజల పునరావాసమునకు స్థల సేకరణ చేయవలసిన పరిస్థితి ప్రస్తుతము యున్నది.

అందుపై సదరు విషయము చాలా కాలము నుండి పెండింగులో యున్నందున మరియు కోర్టు వారి ఆదేశములు కూడా యున్నందున సదరు విషయమును పరిష్కరించుకొనుటకు స్థల యజమానులను సంప్రదింపులకు రావలసినదిగా ఈ కార్యాలయము లేఖ ది. 2.12.2006 నందు కోరడమైనది. అందుపై స్థల యజమానులు కమీషనర్ గారిని తమకు స్థలమునకు నష్ట పరిహారము కానీ లేక స్థలమునకు బదులుగా స్థలము గానీ యిప్పించవలసినదిగా మరలా కోరియున్నారు. అందుపై సదరు ఏరియా నందు ఖాళీ స్థలముల కొరకు పరిశీలన జరుపగా ఇటీవల ప్రభుత్వము వారు ఫన్‌టైం క్లబ్ రోడ్డుకు కలుపు 80'-0" వెడల్పు గల మాస్టర్ ప్లాను రోడ్డును డెలిట్ చేసి యున్నందున 3 రోడ్డు స్థలములు ఖాళీగా ఉన్నట్లు కనుగొనబడినదనిన్నీ వాటి విస్తీర్ణం

సైట్ - ఎ - 243.88 చ.మీ., సైట్ - బి - 305.64 చ.మీ., సైట్-సి-691.20 చ.మీ. (మొత్తము 1240.42 చ.మీ. లు లేక 1483.54 చ.గ.) స్థలము అందుబాటులో వచ్చియున్నదనియూ వాటిని ఫన్‌టైమ్స్ / పంట కాలువ రోడ్ల జంక్షన్ నందు గల స్థల యజమానులకు కేటాయింపు చేయు విషయములో వాటి వివరములు మరియు సదరు స్థలముల ప్లానులు రిలాక్సేషన్ వివరములు అనెగ్జరు నందు ఇస్తూ స్థాయీ సంఘము వారి ముందు తగు నిర్ణయము కోరుచూ ఉంచడమైనదనియూ.

అందుపై స్థాయీ సంఘము వారు తమ తీర్మానము నెం. 376, ది. 25.1.2008 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించగా

5వ వార్డు కమిటీ చైర్ పర్సన్ గారైన శ్రీమతి కె. శ్రీదేవి తమ డిస్సెంట్ నోట్ నందు శ్రీ మల్లినేని వెంకటేశ్వరరావు అను వ్యక్తికి ఫన్ టైమ్స్ పంటకాలువ రోడ్డు నిర్మాణము నిమిత్తము నష్టపోయిన స్థలమునకు ప్రత్యామ్నాయముగా నష్టపరిహారముగా స్థలము కేటాయించుటకు ఈ ఆంశము నందు పేర్కొన్న స్థలమును స్థాయీ సంఘ సభ్యులందరూ ప్రత్యక్షంగా పరిశీలించిన తదుపరి తగు నిర్ణయము చేయుటకు ఈ అంశమును వాయిదా వేయవలసినదిగా కోరియున్నారు.

తదుపరి గౌ. శాసన సభ్యులు కంకిపాడు నియోజక వర్గం శ్రీ దేవినేని రాజశేఖర్ గారు ది. 26.1.2008 నాటి తమ లేఖలో సదరు ఫన్‌టైమ్ క్లబ్ రోడ్డు వెడల్పునకు సంబంధించి శ్రీ మల్లినేని వెంకటేశ్వరరావు మరియు ఇతరులకు ప్రత్యామ్నాయముగా ఇవ్వచూపిన స్థలములు చాలా విలువైనవి అయి వుండి నగరమునకు నడిబొడ్డున వున్నవనియూ కావున సదరు స్థలమును ప్రజోపయోగమునకు ఉపయోగించి సదరు రోడ్డు వెడల్పు నందు భూములు కోల్పోవుచున్న వారికి నగర శివారు ప్రాంతములలో ప్రత్యామ్నాయ స్థలములు ఏర్పాటు చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు స్థలములు నష్టపరిహారముగా కేటాయించుచూ స్టాండింగ్ కమిటీ వారిచే తీసుకొనబడిన నిర్ణయముపై అనేక ప్రముఖ దినపత్రికల యందు ప్రతికూలమైన వార్తా ప్రచురణలు జరిగియున్న విషయములు తెలియజేయుచూ మరియు విజయవాడ నగరపాలక సంస్థ చట్టము నందలి సెక్షను 148 (3) ననుసరించి ఏదైన ఆస్థిని ధఖలు చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదముతో ప్రభుత్వమునకు ప్రతిపాదన పంపవలసియున్నందున పై విషయములన్నియూ కౌన్సిల్ దృష్టికి తెస్తూ తగు నిర్ణయము కొరకు ఉంచడమైనది. (ఆర్.సి.జి2-14879/98).

**48/377** – విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వివిధ వ్యాపార మరియు యితర కార్యకలాపాల నిర్వహణకై సెక్షన్-**516, 521, 539** మరియు **623** ప్రకారము లైసెన్సు పొందవలసియున్నది. సదరు లైసెన్సుల మంజూరుకై సెక్షన్-**622 (2)** ప్రకారము లైసెన్సు ఫీజులను కమీషనరుచే నిర్ణయించబడి కౌన్సిల్ వారి అనుమతి పొందవలసియున్నది. ప్రస్తుతము అమలులో వున్న డి.అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులను ది.**1-4-2004** నుండి అమలగునట్లుగా తీర్మానము నెం.**384**, ది.**24-2-2004** ద్వారా ఆమోదము పొందియున్నది. సదరు రేట్లను నిర్ణయించి మూడు సంవత్సరముల కాలము అయినందున వాటిని మరలా రివైజ్ చేయవలసిన ఆవశ్యకత వున్నందున కౌన్సిల్ వారి ముందుంచగా తీర్మానము నెం.**3**, తేది: **27-4-07** నందు కమిటీని ఏర్పాటు చేయుచూ కమిటీ రిపోర్టును తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించినారు. కానీ సదరు కమిటీ వారి నుండి ఏ నిర్ణయము రానందున **2007**వ సం.మునకు పాత రేట్లనే కొనసాగించుట జరిగినది. అందువలన కార్పొరేషన్‌కు ఆర్థికముగా నష్టము వాటిల్లినందున ప్రస్తుత ఆర్థిక సంవత్సరమునకు మరల నష్టము జరుగకుండా షాపులు, లీజులకు ప్రతి **3** సం.ములకు **33 1/3 %** పెంపుదల చేయుచున్నట్లు డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు ఫీజును కూడా ముడు సంవత్సరములపాటు అమలులో ఉండునట్లుగా యిందుతో జతపరచిన రేట్ల ప్రకారము **33 1/3 %** పెంపుదల ప్రతిపాదించుచూ ఆమోదము కొరకై వుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.**1-57351/05**).

సెక్రటరీ ఇనఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

ది.01-02-2008 శుక్రవారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన
విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

<u>సభ్యుల హాజరు</u>

1. శ్రీమతి మల్లిక బేగం,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీమతి అన్నే ప్రసన్న,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీ వెంకట సత్యనారాయణ
4. శ్రీ ముసునూరి సుబ్బారావు
5. శ్రీ కలపాల అంబేద్కర్
6. శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్
7. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
8. శ్రీమతి తాడి శకుంతల
9. శ్రీమతి నల్లూరు ఉషారాణి
10. శ్రీ పొట్లూరి శివసాయి ప్రసాద్
11. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
12. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
13. శ్రీమతి కోగంటి విమలకుమారి
14. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
15. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
16. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
17. శ్రీ మాగంటి వెంకట నరసింహారావు
18. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్
19. శ్రీమతి కాజా సరోజ
20. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
21. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు
22. శ్రీ అడపా శేషగిరి
23. శ్రీ కాశీనాథ్ దోనేపూడి
24. శ్రీ కోరాడ రామ్మోహన రావు
25. శ్రీ బుద్దా జగన్నాథం
26. శ్రీ యలకల చలపతి రావు
27. శ్రీ ఖాదర్
28. శ్రీ పత్తి నాగేశ్వర రావు
29. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
30. శ్రీ తాజ్‌నోత్ దాసు
31. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
32. శ్రీమతి కోళ్ళ సుధారాణి
33. శ్రీ షేక్ కరీముల్లా
34. శ్రీమతి సుకమంచి శైలజ
35. శ్రీమతి చిలకా సలోమి
36. శ్రీ బోయి సత్యబాబు
37. శ్రీ మహదేవు అప్పాజీరావు
38. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
39. శ్రీ కునుకు రాజశేఖర్
40. శ్రీమతి వీరమాచినేని లలిత
41. శ్రీ పూనూరు గౌతమ్ రెడ్డి
42. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
43. శ్రీ సామంతపూడి నరసరాజు
44. శ్రీ మీసాల రాజేశ్వర రావు
45. శ్రీ దోనేపూడి శంకర్
46. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
47. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
48. శ్రీ ఎరుబోతు రమణారావు
49. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
50. శ్రీ గోగుల రమణారావు
51. శ్రీ చిగురుపాటి బాబూరావు
52. శ్రీ బి.హెచ్.యస్.వి.జానారెడ్డి
53. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
54. శ్రీమతి మురిపాల సత్యవతి
55. శ్రీమతి కొప్పురపు శ్రీదేవి

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు:-</u>

1. శ్రీ షేక్ నాసర్ వలి, ఎం.ఎల్.ఏ.,
   పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు.

<u>కో-ఆప్టెడ్ సభ్యులు:-</u>

1. శ్రీమతి చలపాటి లలితాదేవి
2. శ్రీమతి కడియం చారమ్మ
3. శ్రీ మునీర్ అహ్మాద్

సభకు మేయరు గారు శ్రీమతి మల్లిక బేగం అధ్యక్షత వహించినారు

1/330 ధృవపరచడమైనది

2/331 ప్రశ్నలు - జవాబులు

3/332 వాయిదా వేయడమైనది

4/333 ఆమోదించడమైనది.
పై అంశము నందు సి.పి.ఐ. సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు. మరియు సి.పి.ఐ.(యం) సభ్యులు తమ నిరసనను రికార్డు చేయవలసినదిగా కోరినారు.

5/334 ఆమోదించడమైనది.

6/335 ప్రత్యేక కమిటీ సభ్యుల జాబితా ఇందుతో జతపర్చడమైనది.

7/336 ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారికి రిఫర్ చేయడమైనది.

8/337 ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారికి రిఫర్ చేయడమైనది.

9/338 స్థానిక శాసన సభ్యులు శ్రీ దేవినేని రాజశేఖర్ గారి A.C.D.P. నిధుల నుండి మంజూరయిన జిమ్ మరియు గోడ నిర్మాణము పూర్తయిన పిదప నామకరణము చేయవలసినదిగా నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.
పై తీర్మానముపై సి.పి.ఐ. సభ్యులు తమ నిరసనను రికార్డు చేయవలసినదిగా కోరినారు.

10/339 " ఫోరమ్ ఫూర్ చైల్డ్ రైట్స్ " సంస్థకు రు.1,00,000/-లు ఇచ్చి ప్రోత్సహించుటకు తీర్మానించడమైనది.

11/340 ప్రతిపాదన ఆమోదించడమైనది.

12/341 ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారికి రిఫర్ చేయడమైనది.

13/342 రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

14/343 వాయిదా వేయడమైనది
సదరు అంశము నందు సభా నిర్వహణకు ఆటంకము కలిగించుచున్నందున, సి.పి.ఐ.(యం) సభ్యులైన శ్రీ బోయి సత్యబాబు, శ్రీమతి కాజా సరోజ, శ్రీమతి మురిపాల సత్యవతి, శ్రీమతి కొప్పురపు శ్రీదేవి వారిని సభ నుండి సస్పెండ్ చేయుచూ సభాధ్యక్షుల వారు రూలింగ్ ఇచ్చినారు.
పై అంశము నందు సి.పి.ఐ.; మిగిలిన సి.పి.ఐ.(యం) సభ్యులు మరియు టి.డి.పి. సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు.

మెజారిటీ సభ్యుల ఆమోదముతో సభను ది.**04-02-2008** సోమవారము ఉదయం గం.**10.30**ని॥లకు వాయిదా వేసినట్లు సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

★★★

ది.**04-02-2008** ఉదయం గం.**10.30**ని॥లకు కొనసాగించిన సాధారణ సర్వ సభ్య సమావేశమునకు ఈ క్రింది సభ్యులు మినహా మిగిలిన సభ్యులందరూ హాజరైనారు.

**1.** శ్రీ వెంకట సత్యనారాయణ, **2.** శ్రీ బొడ్డు అప్పల నాయుడు, **3.** శ్రీ యలకల చలపతి రావు మరియు **4.** శ్రీ నూకల నాగేశ్వర రావు.

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు</u> : నలుగురు సభ్యులు హాజరు కాలేదు.

<u>కో-ఆప్టెడ్ సభ్యులు</u> : శ్రీ సంపర రామ్మోహన రావు మరియు శ్రీమతి చలపాటి లలితా దేవి కో-ఆప్టెడ్ సభ్యులూ హాజరు కాలేదు.

| | |
|---|---|
| 15/344 | సదరు అంశము నందు ప్రాంతములో నివసించుచున్న ప్రజలకు అసౌకర్యం కలుగకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గార్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 16/345 | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది<br>సదరు అంశము నందు టి.డి.పి. సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు. |
| 17/346 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది |
| 18/347, 26/355 & 36/365 | G.O.No.112, 113 లు రాష్ట్ర ప్రభుత్వము నుండి జారి అయినందున తీర్మానం అవసరం లేదని తీర్మానించడమైనది<br>పై అంశము నందు సి.పి.ఐ.(యం) సభ్యులు; టి.డి.పి. సభ్యులు మరియు సి.పి.ఐ. సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు. |
| 19/348 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 20/349 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 21/350 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 22/351 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 23/352 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 24/353 | కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 25/354 | కొండ ప్రాంతాలు, రెవిన్యూ ప్రభుత్వ పోరంబోకు స్థలాలను రిజిష్ట్రేషన్ చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది |
| 26/355 | G.O.No.112, 113 లు రాష్ట్ర ప్రభుత్వము నుండి జారి అయినందున తీర్మానం అవసరం లేదని తీర్మానించడమైనది<br>పై అంశము నందు సి.పి.ఐ.(యం) సభ్యులు; టి.డి.పి. సభ్యులు మరియు సి.పి.ఐ. సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు. |
| 27/356 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 28/357 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 29/358 | మరియొక బ్రాంచిని ఏర్పాటు చేయవలసినదిగా ఆంధ్రా బ్యాంకు వార్ని కోరుతూ తీర్మానించడమైనది |
| 30/359 | కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది |
| 31/360 | నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |

32/361 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

పై ప్రతిపాదిత తీర్మానముపై శ్రీ సి.హెచ్.బాబూరావు, **55**వ వార్డు మెంబర్; శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్; శ్రీ ఎరుబోతు రమణా రావు, **52**వ వార్డు మెంబర్ గార్లు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా, శ్రీ కాశీనాథ్ దోనేపూడి, **23**వ వార్డు మరియు శ్రీ దోనేపూడి శంకర్, **49**వ వార్డు మెంబర్ గార్లు బలపర్చినారు.

సవరణ తీర్మానము : ''పి.ఆర్.ఓ. సెక్షన్‌ను ప్రైవేటీకరించరాదని, పి.ఆర్.ఓ.గా ప్రైవేట్ వ్యక్తులను నియమించిన ఉత్తర్వులను తక్షణమే వెనక్కు తీసుకోవాలనీ, గతంలో మాదిరిగా పి.ఆర్.ఓ. సెక్షన్‌ను కార్పోరేషనే నిర్వహించాలని తీర్మానించడమైనది''.

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా, సవరణకు అనుకూలముగా **27** మంది సభ్యులు, వ్యతిరేకముగా **25** మంది సభ్యులు ఓటు చేసినారు.

కావున, పై సవరణ తీర్మానము ఆమోదించబడినదనియూ, ప్రతిపాదిత తీర్మానము వీగిపోయినదనియూ సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

33/362 నిబంధనల ప్రకారం కమీషనరు గార్ని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది

34/363 మురికివాడల అభివృద్ధి కమిటీకి రిఫర్ చేయడమైనది

35/364 వాయిదా వేయడమైనది.

36/365 G.O.No.112, 113 లు రాష్ట్ర ప్రభుత్వము నుండి జారీ అయినందున తీర్మానం అవసరం లేదని తీర్మానించడమైనది

పై అంశము నందు సి.పి.ఐ.(యం) సభ్యులు; టి.డి.పి. సభ్యులు మరియు సి.పి.ఐ. సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు.

37/366 గాంధీ పర్వతమును మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచుటకు గాంధీ పర్వత సంస్థ వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

38/367 ఆఫీసు సూచన ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చు వరకూ సీనియర్ హెడ్‌మాస్టర్ గార్ని ఉపవిద్యా అధికారిగా నియమించవలసినదిగా తీర్మానించడమైనది.

39/368 ప్రతిపాదన ఆమోదించడమైనది

40/369 ప్రతిపాదన ఆమోదించడమైనది

41/370 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

పై ప్రతిపాదిత తీర్మానముపై శ్రీ సి.హెచ్.బాబూరావు, **55**వ వార్డు మెంబర్; శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్; శ్రీ ఎరుబోతు రమణా రావు, **52**వ వార్డు మెంబర్ గార్లు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా, శ్రీ కాశీనాథ్ దోనేపూడి, **23**వ వార్డు మరియు శ్రీ దోనేపూడి శంకర్, **49**వ వార్డు మెంబర్ గార్లు బలపర్చినారు.

సవరణ తీర్మానము : ''పి.ఆర్.ఓ. సెక్షన్‌ను ప్రైవేటీకరించరాదని, పి.ఆర్.ఓ.గా ప్రైవేట్ వ్యక్తులను నియమించిన ఉత్తర్వులను తక్షణమే వెనక్కు తీసుకోవాలనీ, గతంలో మాదిరిగా పి.ఆర్.ఓ. సెక్షన్‌ను కార్పోరేషనే నిర్వహించాలని తీర్మానించడమైనది''.

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా, సవరణకు అనుకూలముగా **27** మంది సభ్యులు, వ్యతిరేకముగా **25** మంది సభ్యులు ఓటు చేసినారు.

కావున, పై సవరణ తీర్మానము ఆమోదించబడినదనియూ, ప్రతిపాదిత తీర్మానము వీగిపోయినదనియూ సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

42/371 నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది

43/372 ప్రతిపాదన ఆమోదించడమైనది

44/373 సదరు ప్రాంతములో నివసించుచున్న ప్రజలకు అసౌకర్యం కలుగకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గార్ని కోరుతూ తీర్మానించడమైనది.

45/374 కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది

46/375, వాయిదా వేయడమైనది
47/376 వాయిదా వేయడమైనది
48/377 వాయిదా వేయడమైనది

సభాధ్యక్షుల వారైన గౌ॥ మేయరు గారు రాత్రి గం.7.30ని॥లకు
సభ ముగిసినట్లు ప్రకటించినారు.

(సం.) ఇ.అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

(సం.) మల్లిక బేగం ,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.